GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : ఆదివారం-జనవరి 21-2024 పేజీలు : 3

## రాహుల్ గాంధీకి రూ. 500 జరిమానా



**టీ మీడియా, జనవరి 20, న్యూఢిల్లీ :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి మహారాష్ట్రలోని థానే కోర్టు రూ.500 జరిమానా విధించింది. వివరాల ప్రకారం.. 2017లో జర్నలిస్ట్ గౌరీ లంకేశ్ హత్య జరిగింది. ఆమె హత్యతో ఆరెస్సెస్‌కు సంబంధం ఉందని రాహుల్ అన్నారంటూ సంఘ్ కార్యకర్త వివేక్%ా% రాహుల్‌పై పరువునష్టం దావా వేశారు. అయితే, కోర్టుకు తన స్టేట్మెంట్‌ను రాహుల్ ఇంతవరకు ఇవ్వలేదు. దీంతో, 881 రోజుల ఆలస్యానికి గాను కోర్టు ఆయనకు రూ.500 జరిమానా విధించింది. ఈ సందర్భంగా రాహుల్ తరపు న్యాయవాది నారాయణ్ అయ్యర్ కోర్టులో తన వాదనలు వినిపిచారు. తన క్లయింట్ ఢిల్లీలో ఉంటారని, ఒక పార్లమెంట్ సభ్యుడిగా ఆయన ఎక్కువగా ప్రయాణాలు చేస్తుంటారని చెప్పారు. ఈ కారణంగానే స్టేట్మెంట్ ఇవ్వడంలో ఆలస్యమయిందని కోర్టుకు విన్నవించారు. ఆయన వాదనలతో ఏకీభవించిన కోర్టు రాహుల్‌కు రూ.500 జరిమానా విధించింది. ఫిబ్రవరి 15న మరోసారి కేసును విచారిస్తామని తెలిపింది. ఈలోగా రాతపూర్వక స్టేట్మెంట్‌ను ఇవ్వాలని ఆదేశించింది.

# పొలిటికల్ వాటర్ వార్

## బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ మధ్యలో బీజేపీ



**టి మీడియా, జనవరి 20, హైద్రాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో మళ్లీ వాటర్ వార్ మొదలైంది. కృష్ణా నదిపై ఉన్న ఉమ్మడి ప్రాజెక్టులను కె ఆర్ ఏం బి కి అప్పగించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఒప్పుకుందన్న హరీష్ రావు వ్యాఖ్యలు పొలిటికల్ హీట్ పెంచాయి. కేంద్రం నుంచి అలాంటి ప్రతిపాదన వచ్చిందని.. కానీ తాము అందుకు ఒప్పుకోలేదని తెలంగాణ ప్రభుత్వం వివరణ ఇచ్చింది. దీనిపై అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.ప్రభుత్వం వివరణ ఇచ్చినా.. ఈ అంశంపై బీఆర్ఎస్ మాత్రం తన వాదన వినిపిస్తూనే ఉంది. ఉమ్మడి ప్రాజెక్టులను కె ఆర్ ఏం బి నిర్వహిస్తే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి. కేంద్రం షరతులకు రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ఒప్పుకున్నదని ఆయన ప్రశ్నించారు.మరోవైపు ఈ వ్యవహారంలో బీఆర్ఎస్‌కు బీజేపీ కౌంటర్ ఇచ్చింది. గతంలో కృష్ణా నదీ జలాలకు సంబంధించి జరిగిన ఒప్పందంపై కేసీఆర్ సంతకం చేశారని.. అప్పుడు హరీశ్‌రావు ఇరిగేషన్ మంత్రిగా ఉన్నారని బీజేపీ మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు.

### తీవ్ర అన్యాయం..

ఉమ్మడి ప్రాజెక్టులను కేఆర్ ఏం బి నిర్వహిస్తే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి. కేఆర్ఎంబీ పరిధిలోకి శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులను తీసుకెళ్లడం సరికాదని సూచించారు. కేంద్ర షరతులకు రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ఒప్పుకున్నదని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ప్రయోజనాలను ప్రభుత్వం కేంద్రానికి తాకట్టు పెట్టిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి కేవలం ఆంధ్ర ప్రయోజనాలను నెరవేర్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు నిరంజన్‌రెడ్డి. ఉమ్మడి ప్రాజెక్టులు నిజంగానే కె ఆర్ ఏం బి పరిధిలోకి వెళతాయా లేదా అన్న విషయంలో క్లారిటీ రాకపోయినా.. రాజకీయ పార్టీలు మాత్రం తప్పు మీదంటే మీదే అంటూ ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకుంటున్నాయి.

### సీఎం రేవంత్, అక్బరుద్దీన్ ఓవైసీ

# చెట్టాపట్టాల్..

## లోక్‌సభ ఎన్నికలే టార్గెట్ న..?



**టి మీడియా, జనవరి 20, హైద్రాబాద్ :** పార్లమెంట్ ఎన్నికలపై వ్యూహాత్మకంగా ముందుకెళ్తోంది కాంగ్రెస్ పార్టీ. లండన్ పర్యటనలో ఉన్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి టీంలో సడెన్‌గా అక్బరుద్దీన్ ఓవైసీ ప్రత్యక్షమవడం పొలిటికల్ వర్గాల్లో చర్చకు దారి తీసింది. రాజకీయంగా ఎంఐఎం పార్టీని దగ్గర చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ చూస్తోందని పొలిటికల్ గా డిస్కషన్ జరుగుతుంది. అందులో భాగంగానే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే అక్బర్‌ని కాంగ్రెస్ ప్రొటెం స్పీకర్‌గా ఎన్నుకుంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లండన్‌లో భారతీయ మూలాలున్న బ్రిటిష్ పార్లమెంట్ మెంబర్లతో సమావేశమయ్యారు. చారిత్రాత్మకమైన వెస్ట్ మినిస్టర్ ప్యాలెస్‌లో జరిగిన ఈ భేటీ ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 'భారత్, బ్రిటన్ మధ్య బలమైన బంధం ప్రజాస్వామ్యమే. ఇప్పుడు ప్రపంచం ఎదుర్కుంటున్న సమస్యల పరిష్కారానికి ప్రజాస్వామ్యాన్ని పటిష్టపరచడమే అత్యవసరం' అన్నారు.యునెస్కో 1016 సంవత్సరంలోనే లండన్ లోని వెస్ట్ మినిస్టర్ ప్యాలెస్ ను ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తించింది. ఈ చారిత్రక భవనంలోనే ఈ సమావేశం జరిగింది. లేబర్ పార్టీ ఎంపీ వీరేంద్ర శర్మతో పాటు మరో ఏడుగురు ఎంపీలు, ఉన్నత స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. అయితే రేవంత్ రెడ్డి టీంలో అక్బరుద్దీన్ ఓవైసీ ప్రత్యక్షమవడం పొలిటికల్ వర్గాల్లో చర్చకు దారి తీసింది. థేమ్స్ నది నిర్వహణపై అధ్యయనం చేసి మూసీ నది ప్రక్షాళనలో అమలు చేయాలనేది సీఎం మీటింగ్ సారాంశం. అయితే గతంలో మూసీ నది ప్రక్షాళన చేసి ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో కమర్షియల్ సర్క్యూట్ డిజైన్ చేయాలని జరిపిన సమీక్షలో, పాతబస్తీకి మెట్రో ను విస్తరించే సమీక్షలో పాత బస్తికి చెందిన ఎంఐఎం నేతలు కూడా పాల్గొన్నారు. ఇప్పుడు లండన్ పర్యటనకి అక్బరుద్దీన్ కి అధికారికంగా ఆహ్వానందినట్లుగా సమాచారం.ఇక లండన్ పర్యటనలో ఈఇద్దరు నేతలు కలిసి పాల్గొనడం చూస్తుంటే తెలంగాణ రాజకీయాల్లో పార్టీల మధ్య ఏం జరుగుతుందనే ఆలోచన మొదలైంది. మూసీ ప్రక్షాళన అంశం మాటున %వీ×వీ% కాంగ్రెస్ మధ్య మైత్రి జరగబోతోందని ఎంపీ ఎలక్షన్ల నేపథ్యంలో రేవంత్.. ఎంఐఎంను కలుపుకునే ప్రయత్నం చేస్తున్నరనే టాక్ వినిపిస్తుంది. లండన్ లో అక్బరుద్దీన్, రేవంత్ మధ్య ఏం చర్చ జరిగిందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. రాజకీయంగా ఎంఐఎం పార్టీని దగ్గర చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ చూస్తోందని పొలిటికల్ గా డిస్కషన్ జరుగుతుంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రోటీన్ స్పీకర్ గా ఎన్నుకున్నారు. ఆ తర్వాత అక్బరుద్దీన్ కొన్ని వ్యాఖ్యలు కూడా చేశారు. అక్బర్ నీ కాంగ్రెస్ ప్రొటెం స్పీకర్ గా ఎన్నుకోవడం ఆ తర్వాత అసెంబ్లీ సమావేశాల్లో ఎంఐఎం వర్సెస్ కాంగ్రెస్ గా వాడి వేడి చర్చలు జరగటం. ఇప్పుడు అక్బరుద్దీన్ సీఎం లండన్ పర్యటనలో కలిసి పాల్గొనడం అన్ని చూస్తుంటే తెలంగాణ రాజకీయాల్లో ఈ రెండు పార్టీల మధ్య ఏం జరుగుతుందనే ఆలోచన మొదలైంది.మరోవైపు పార్లమెంట్ ఎన్నికలపై తగ్గేదేలే అంటున్నారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. మెజార్టీ స్థానాలు సాధించి తీరుతామంటున్నారు. అధికారం పోయినా బీఆర్ఎస్‌కు అహంకారం తగ్గలేదన్నారు సీఎం రేవంత్. పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించి..బీఆర్ఎస్ గుర్తు లేకుండా చేస్తామని లండన్ వేదికగా ఫైరయ్యారు రేవంత్‌రెడ్డి. వంద మీటర్ల లోతులో పాతిపెడతామన్నారు.

లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, ఏం ఐ ఏం సపోర్టుతో ముందుకెళ్లాలని భావిస్తోందా..? అదే జరిగితే అసెంబ్లీ ఎన్నికల మాదరిగే..లోక్‌సభ ఎన్నికల్లోనూ అత్యధిక స్థానాలు గెలవాలని యోచిస్తోంది. మొత్తానికి అక్బరుద్దీన్‌తో సీఎం కలిసి పాల్గొనడం.. లండన్ పాలిటిక్స్ వ్యూహం ఏంటనేది హాట్ టాపిక్‌గా మారింది.

### తెలంగాణలో మరిన్ని

# ఈ వి చార్జింగ్ స్టేషన్లు..

**-డొమెస్టిక్ సోలార్ ప్లాంట్లకు భారీ రాయితీలు**

**-డిప్యూటీ సీఎం మల్లు బట్టీ విక్రమార్క**



**టి మీడియా, జనవరి 20, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అమలవుతున్న సోలార్, విండ్, స్మాల్ హైడ్రో పవర్, చెత్త నుంచి విద్యుత్ తయారీ, నిర్వహిస్తున్న కార్యక్రమాలపై రాష్ట్ర సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి టీఎస్ రెడ్‌కో అధికారులతో సమీక్ష నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో విద్యుత్ వాహనాలకు చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడానికి కావలసిన చర్యలు తీసుకోవాలని టీఎస్ రెడ్‌కో అధికారులను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అమలవుతున్న సోలార్, విండ్, స్మాల్ హైడ్రో పవర్, చెత్త నుంచి విద్యుత్ తయారీ, నిర్వహిస్తున్న కార్యక్రమాలపై రాష్ట్ర సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి టీఎస్ రెడ్‌కో అధికారులతో సమీక్ష నిర్వహించారు.

పెట్రోల్ డీజిల్ వాహనాలతో పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టడంతోపాటు ఇంధన పొదుపు చర్యలను పోత్సహిస్తోంది రాష్ట్ర సర్కార్. ఇటీవల మార్కెట్లోకి వస్తున్న విద్యుత్ వాహనాలకు చార్జింగ్ అందించడానికి ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో చార్జింగ్ స్టేషన్లు నెలకొల్పాల్సిన ఆవశ్యకత ఉందని అధికారులకు సూచించారు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విద్యుత్ కొరత రాకుండా ఉండటానికి సోలార్ విద్యుత్ ను పెద్ద మొత్తంలో వినియోగంలోకి తీసుకురావాలన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని జలాశయాలపై సోలార్ ప్రాజెక్ట్ నిర్మాణానికి కావాల్సిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల భవనాలపై సోలార్ రూఫ్ టాప్ సిస్టం ఏర్పాటు చేసుకుని అమలు పరచడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. సోలార్, విండ్, హైడ్రోజన్, పంప్డ్ స్టోరేజ్ లాంటి టెక్నాలజీ పాలసీలు పెండింగ్‌లో ఉన్న అన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో డిప్యూటీ సీఎం చర్చించారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో సేకరించిన చెత్త నుంచి కంప్రెస్డ్ బయో గ్యాస్, విద్యుత్ తయారీ పనులు, భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికలపై ఆరా తీశారు. ఖమ్మం వరంగల్ నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లలో బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటు గురించి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్‌కు పంపించిన ప్రతిపాదనల గురించి టీఎస్ రెడ్కో వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జానయ్య డిప్యూటీ సీఎంకు వివరించారు.

తెలంగాణ వ్యాప్తంగా సోలార్ విద్యుత్ ఉత్పత్తిని పెంచడానికి గృహ వినియోగదారులకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీల పై అవగాహన కల్పించి ప్రోత్సహించాలని ఆదేశాలు ఇచ్చారు. గృహ వినియోగదారులకు ఒక కిలో వాట్ సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్యానెల్స్ ఏర్పాటు చేసుకునేందుకు 18 వేల రూపాయల రాయితీ ప్రభుత్వం ఇస్తున్నదని చెప్పారు. మూడు కిలో వాట్స్ వరకు 18 వేల రూపాయల చొప్పున సబ్సిడీ ఇస్తామన్నారు. మూడు కిలో వాట్స్ నుంచి పది కిలో వాట్స్ వరకు కిలో వాట్ కు 9వేల రూపాయల చొప్పున ప్రభుత్వం రాయితీ ఇస్తుందన్నారు. ఈ అంశాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి సోలార్ విద్యుత్ ఉత్పత్తి ఉపయోగంతో కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. టీఎస్ రెడ్కో సంస్థ నిర్వహణ, బోర్డు కమిటీ, సంస్థ ద్వారా అమలు చేస్తున్న పథకాలు, సంస్థ సిబ్బంది పని తీరు గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆ సంస్థ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. జానయ్య డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు వివరించారు.

### ఎలాంటి ప్రీమియం చెల్లించకుండానే

# ఉద్యోగులకు రూ.1.12 కోట్ల బీమా

**- యూబీఐతో ఆర్టీసీ ఒప్పందం**



**టి మీడియా, జనవరి 20, హైదరాబాద్ :** తమ ఉద్యోగుల టీఎస్ఆర్టీసీ ఒప్పందం చేసుకుంది. ఉద్యోగులకు ప్రమాద బీమా పెంపుపై యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కీలక ఒప్పందం చేసుకుంది. దీంతో రూ.40 లక్షల నుంచి రూ. ఒక కోటికి ప్రమాద బీమా పెరిగింది. హైదరాబాద్ లోని బస్ భవన్‌లో శనివారం ప్రమాద బీమా పెంపుపై టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, యూబీఐ సీజీఎం అండ్ జోనల్ హెడ్ భాస్కర్ రావులు ఈ మేరకు ఒప్పందం చేసుకున్నారు.రోడ్డు ప్రమాదాల్లో ఆర్టీసీ ఉద్యోగులు అకాల మరణం చెందినా, శాశ్వతంగా దివ్యాంగులైన సిబ్బందికి ఈ ప్రమాద బీమా వర్తించనుంది. దీన్నంతటిని యూబీఐ సూపర్ శాలరీ సేవింగ్ అకౌంట్ కింద రూ.కోటి ప్రమాద బీమాను అందించనున్నారు. అలాగే రూపే కార్డు ద్వారా మరో రూ.12 లక్షల వరకు బీమా వర్తిస్తుంది. అయితే ఇందు కోసం ఎలాంటి ప్రీమియం చెల్లించకుండానే మొత్తంగా రూ.1.12 కోట్ల వరకు ప్రమాద బీమాను యూబీఐ సహకారంతో బాధిత కుటుంబాలకు ఆర్టీసీ సంస్థ అందించనుంది. పెరిగిన ప్రమాద భీమా ఫిబ్రవరి 1 వ తేది నుంచి అమల్లోకి రానుంది.

ఎలాంటి ప్రీమియం చెల్లింపు లేకుండా రూ.1.12 కోట్ల వరకు ప్రమాద బీమాను పెంచడం శుభపరిణామన్నారు టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్. ప్రమాద బీమాను పెంచాలని కోరగానే అంగీకరించిన యూబీఐ ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రమాద బీమా పెంపు అంశాన్ని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్వాగతించారని, ఇది సిబ్బందికి ఎంతో మేలు చేకూరుస్తుందని అభిప్రాయపడ్డారు. యూబీఐ సూపర్ శాలరీ సేవింగ్ అకౌంట్ కింద రోడ్డు ప్రమాదాల్లో మరణించిన 12 మంది సిబ్బంది కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.40 లక్షల చొప్పున అందజేశామని తెలిపారు. ఉద్యోగుల సంక్షేమానికి సంస్థ అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు సజ్జనార్గుర్తుచేశారు.ఇదిలావుంటే, గతంలో శాలరీ శ్లాబులతో ప్రమాద బీమా ఇచ్చేవారు. ఈ కొత్త ఒప్పందంలో శాలరీ శ్లాబులతో సంబంధం లేకుండా ప్రతి ఒక్క సిబ్బందికి రూ.ఒక కోటి ప్రమాద బీమా వర్తిస్తుంది. రూపే కార్డు ఉంటే మరో రూ.12 లక్షల బీమా అందుతుంది. సిబ్బంది, ఉద్యోగుల శాలరీ అకౌంట్స్‌ను రెండేళ్ల క్రితం యూబీఐకి టీఎస్ఆర్టీసీ యాజమాన్యం మార్చింది. ఈ ఖాతా ద్వారా ఉచిత ప్రమాద బీమా సౌకర్యం లభిస్తోంది.



# చెత్త కుప్పలో ఆధార్, పాన్, ఎటిఎం కార్డులు

**- 14 ఏళ్లుగా పోస్ట్ మాన్ నిర్వాకం**

**టీ మీడియా, జనవరి 20, వికారాబాద్ :** అన్ని రకాల పనులకు ఆధార్ కార్డు అనివార్యంగా మారింది. సిమ్ కార్డు నుంచి విమాన టికెట్ వరకు అన్నింటికీ ఆధార్ కార్డు తప్పనిసరి. కానీ దాన్ని ఓ పోస్ట్ మ్యాన్ చెత్తలో పడేసిన వైనం తాజాగా వెలుగులోకి వచ్చింది. చెత్త కుప్పలో వేల సంఖ్యలో ఆధార్, పాన్, లెటర్లు కనిపించడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన వికారాబాద్ జిల్లా చౌడపూర్ లో చోటుచేసుకుంది.

వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కేంద్రంలో నరసింహులు వ్యక్తి పోస్ట్ మాన్ పనిచేస్తున్నాడు. పోస్టాఫీసులకు వచ్చిన ఆధార్ కార్డు, పాన్ కార్డు, లెటర్లు ఎవరికి ఇవ్వకుండా వచ్చినవాటన్నింటిని కార్యాలయంలోనే పడేశాడు. అలా ఒకటికాదు రెండు కాదు 2011 నుంచి లబ్ధిదారులకు వచ్చిన ఆధార్ కార్డులు, పాన్ కార్డులు, ఏటీఎంలు, లెటర్లను చెత్త కుప్పలో పడేసాడు. దాదాపు 14 సంవత్సారాల ఆదార్, పాన్, ఏటీఎంలు, లెటర్లు అన్నీ గ్రామపంచాయతీ ట్రాక్టర్ లో వేయడంతో గ్రామప్రజలు షాక్ తిన్నారు. గత 14 ఏళ్లుగా వచ్చినవన్నీ పోస్టాఫీసులో చెత్తలా పేరుకుపోతుండటంతో ఎలాగైనా చెత్తకుప్పలో పడివేయడం మంచిదని భావించాడు. గ్రామపంచాయతీకి కాల్ చేశాడు. దీంతో గ్రామ పంచాయితీ ట్రాక్టర్ అక్కడకు రావడంతో అధార్, పాన్, లెటర్లు, ఏటీఎంలు అన్నీ మూటలో తీసుకుని వచ్చి చెత్తకుప్పలో పారివేయడంతో పోస్ట్ మాన్ భాగోతం వెలుగుచూసింది. కార్యాలయానికి వచ్చినవన్నీ అలాగే పడివేయడంపై గ్రామస్తులు మండిపడుతున్నారు. దీంతో నిర్లక్ష్యం వహించిన పోస్ట్ మ్యాన్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## అన్నదానానికి విరాళం

**టీ మీడియా, జనవరి 20, మహానంది:** మహానంది పుణ్యక్షేత్రంలో అమలవుతున్న నిత్యాన్నదాన పథకానికి 10వేల రూపాయలు విరాళం వచ్చినట్లు టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగభూషణం తెలిపారు. శనివారం తూర్పుగోదావరి జిల్లా, ఆలమూరు మండలం, మోదుకురు గ్రామానికి చెందిన రావూరి సత్యనారాయణ పేరుమీద పట్టాభి రామన్న అందజేసినట్లు తెలిపారు. వారికి బాండుతో పాటు, ప్రసాదాలను అందజేసినట్లు తెలిపారు.





### వైయస్సార్ ఘాట్ లో

# తండ్రికి షర్మిల ఘన నివాళి

**టీ మీడియా, జనవరి 20, కడప :** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల కడప జిల్లా ఇడుపులపాయలోని వైయస్సార్ ఘాటును సందర్శించారు. తన తండ్రి డాక్టర్ వైఎస్ఆర్ సమాధి వద్ద నివాళు లర్పించారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు కెవిపి రామచంద్రరావుతో కలసి ప్రత్యేక విమానంలో శనివారం సాయంత్రం కడప విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడి నుంచి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి భారీ కాన్వాయ్ గా బయలుదేరి ఇడుపులపాయకు వచ్చారు. పిసిసి అధ్యక్షురాలిగా రేపు విజయవాడలో బాధ్యతలు చేపడుతున్న తరుణంలో షర్మిల తన తండ్రి ఆశీస్సులు తీసుకునేందుకు ఇడుపులపాయలోని వైయస్సార్ ఘాట్ సందర్శించి తండ్రి డాక్టర్ వైఎస్ఆర్ సమాధి వద్ద నివాళులర్పించారు. కాగా డాక్టర్ వైయస్ ఆత్మగా పిలవబడే మాజీ రాజ్యసభ సభ్యులు కెవిపి రామచంద్ర రావు సుదీర్ఘకాలం తర్వాత వైయస్ సమాధిని సందర్శించారు. షర్మిల తో కలిసి శనివారం తన ఆప్త మిత్రుడు వైయస్ సమాధి వద్దకు చేరుకొని, నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి, మాజీ పిసిసి అధ్యక్షులు శైలజనాథ్, ఆ పార్టీ సీనియర్ నాయకులు ఎన్. తులసి రెడ్డి, మాజీ మంత్రి అహమదుల్లా, మాజీ ఎమ్మెల్యే కమలమ్మ, పార్టీ జిల్లా అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు, పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీనివాసరెడ్డి తోపాటు అనంతపురం, అన్నమయ్య, నంద్యాల తదితర జిల్లాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొని వైయస్ కు నివాళులు అర్పించారు.

## టీ మీడియా ఎడిటర్ ఎస్. మురళి కృష్ణ ని సన్మానించిన

**- మహనీయులు ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షులు**

**- బొంకురి కైలాసం**



**టీ మీడియా, జనవరి 20, పెద్దపల్లి :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మహనీయుల ఆశయ సాధన సంఘం కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు బొంకురి కైలాసం ఆధ్వర్యంలో టీ మీడియా ఎడిటర్ సంగపతి మురళి కృష్ణ ని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం టీ మీడియా పేపర్ గురించి పలు విషయాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, సంఘం సభ్యులు, టీ మీడియా పెద్దపల్లి రిపోర్టర్. కుమార్, రామగుండం క్రైమ్ రిపోర్టర్. వినయ్ కుమార్. మంథని రిపోర్టర్ కుమార్. పాల్గొన్నారు.

## ఒలింపిక్స్ నుంచి ఇజ్రాయెల్‌ను బహిష్కరించండి

**- ఐఒసికి పాలస్తీనా పౌర సమాజం విజ్ఞప్తి**



**టీ మీడియా, జనవరి 20, గాజా :** గాజాలో యుద్ధ నేరాలకు పాల్పడుతున్న ఇజ్రాయెల్‌ను ఒలింపిక్స్ నుంచి బహిష్కరించాలని పాలస్తీనా క్రీడాకారులు, పౌర సమాజం డిమాండ్ చేసింది. 300 కంటే ఎక్కువ పాలస్తీనా స్పోర్ట్స్ క్లబ్‌లు, డజన్ల కొద్దీ పాలస్తీనా పౌర సమాజ సంస్థలు ఈ మేరకు అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఒసి) ని కోరాయి.పాలస్తీనియన్ పురుషులు , మహిళల ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్ , వాలీబాల్ క్లబ్‌లు, ఇజ్రాయెల్ సైనికులచే చంపబడిన వారి ఆటగాళ్ల కుటుంబ సభ్యులు సంయుక్తంగా ఈ పిలుపునిచ్చాయి. "తదుపరి ఒలింపిక్ క్రీడల నుండి ఇజ్రాయెల్‌ను నిషేధించడం ద్వారా ఒలింపిక్ కమిటీ తన గౌరవాన్ని, విశిష్టతను నిలబెట్టుకోవాలని పాలస్తీనా పౌర సమాజం కోరింది. అంతర్జాతీయ చట్టాలను కాలరాచి గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న, వర్ణ వివక్ష, జాతి నిర్మూలన చర్యలకు ఇంతవరకు 24,000 మందికి పైగా పాలస్తీనియన్లు చనిపోయారు, ఇజ్రాయిల్ దాడిలో అమాయక పౌరులు, జర్నలిస్టులు, క్రీడాకారులు అనేక మంది చనిపోయారని గాజాలోని పాలస్తీనా ఒలింపిక్ కమిటీ కార్యాలయాన్ని కూడా ధ్వంసంచేశాయని పాలస్తీనా ఒలింపిక్ ఫుట్‌బాల్ టీమ్ కోచ్, కెప్టెన్ హనీ అల్-మస్దర్ పేర్కొన్నారు. దక్షిణాఫ్రికాలో వర్ణ వివక్ష రాజ్యమేలినప్పుడు ఆ దేశాన్ని ఒలింపిక్స్‌తో సహా అన్ని అంతర్జాతీయ క్రీడా పోటీల నుంచి బహిష్కరించారు. ఇప్పుడు ఇజ్రాయిల్‌కు అదే సూత్రాన్ని వర్తింపజేయడంద్వారా ఐఒసి తన నిబద్ధతను చాటుకోవాలని పాలస్తీనా పౌర సమాజం కోరింది. ఇజ్రాయిల్‌ను ఒలింపిక్స్‌కు అనుమతించడమంటే అది సాగిస్తున్న వర్ణ వివక్ష, యుద్ధ నేరాలకు మద్దతు తెలపడమేనని పేర్కొంది

## పట్టాలు తప్పిన కన్నూర్-అలప్పుజ ఎక్స్‌ప్రెస్ రైలు



**టీ మీడియా, జనవరి 20, కేరళ :** కేరళలో కన్నూర్-అలప్పుజ ఎగ్జిక్యూటివ్ ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పింది. శనివారం తెల్లవారుజామున కన్నూర్ యార్డులో షంటింగ్ ప్రాసెస్ (రైలు దారి మళ్లించే ప్రక్రియ) నిర్వహిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. రైలులోని కొన్ని బోగీలు పట్టాలు తప్పి పక్కకు వెళ్లాయి. దాంతో పట్టాలు తప్పిన బోగీలను తొలగించి రైలును పంపించారు. ఈ ఘటన కారణంగా రైలు సుమారుగా గంటన్నర ఆలస్యమైంది. షెడ్యూల్ ప్రకారం ఇవాళ ఉదయం 5.10 గంటలకు కన్నూరు నుంచి బయలుదేరాల్సిన రైలు.. 6.43 గంటలకు బయలుదేరింది. రైల్వే అధికారులు పట్టాలు తప్పిన బోగీలను తిరిగి ట్రాక్‌లోకి తీసుకువచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు.

## అమెజాన్‌లో అయోధ్య నకిలీ ప్రసాదం..

**- నోటీసులు జారీ**




**టీ మీడియా, జనవరి 20, న్యూఢిల్లీ :** అయోధ్యలో రామ్‌లల్లా ప్రాణప్రతిష్ట వేళ.. నకిలీ ప్రసాదం అమ్మకాలు చేపట్టిందన్న ఆరోపణల మేరకు అమెజాన్ సంస్థకు నోటీసులు జారీ అయ్యాయి. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ (సీఏఐటీ) ఫిర్యాదు నేపథ్యంలో సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ (సీసీపీఏ) అమెజాన్ సంస్థకు నోటీసులు జారీ చేసింది. దీనిపై వారంలోగా వివరణ ఇవ్వాలంటూ గడువు ఇచ్చింది. లేదంటే వినియోగదారుల రక్షణ చట్టం-2019 ప్రకారం సంస్థపై చర్యలు తప్పవని హెచ్చరించింది. ఈ ఆరోపణలపై అమెజాన్ ప్రతినిధి ఒకరు స్పందించారు. కస్టమర్లను తప్పుదోవ పట్టిస్తున్న విక్రేతలపై చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. దీంతోపాటు రామ మందిర ప్రసాదం పేరిట ఉన్న ఉత్పత్తుల సేల్స్ ఆప్షన్‌ను తొలగించినట్లు వెల్లడించారు.

## మాంసాహారం విక్రయాల దుకాణాలు బంద్ చేయాలి



**టీ మీడియా, జనవరి 20, వనపర్తి బ్యూరో :** అయోధ్యలో శ్రీరామ ప్రాణప్రతిష్ట సంధర్భంగా దేశవ్యాప్తంగా జరిగే ఉత్సవాల సంధర్భంగా 22న వనపర్తి జిల్లా వ్యాప్తంగా మద్యం, మాంసాహారం (మటన్, చికెన్, చేపల ) విక్రయాల నిలుపుదల దుకాణాలు బంద్ చేయుటకై తగు ఉత్తర్వులు జారీ చేయుటకై భారతీయ జనతా పార్టీ వనపర్తి జిల్లా శాఖ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఆరాధ్య దైవము, ఆదిపురుషుడు శ్రీరామదుని అత్యంత భక్తిశ్రద్దలతో ప్రపంచమంతా ఆరాధిస్తున్నాము. ఆయోధ్యలో తేది: 22న నూతన ఆలయ నిర్మాణం శ్రీరాముడు (బాల రాముడి విగ్రహ) ప్రాణప్రతిష్ట జరుగుతున్న సందర్భంగా దేశవ్యాప్తంగానే కాకుండా ప్రపంచ నలుమూలలా వున్న హిందూ ఆలయాలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మన దేశవ్యాప్తంగా తేది: 22న సోమవారం రోజున మద్యం, మాంస విక్రయాలు (మటన్, చికెన్, చేపల) విక్రయాలను బంద్ చేయుటకు నిర్ణయించడమైనది.అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు కూడా సెలవు ప్రకటించడమైనది. ఇందులో భాగంగా వనపర్తి జిల్లాలో కూడా 22న సోమవారం రోజున మద్యం, మాంస విక్రయాలు (మటన్, చికెన్, చేపల) విక్రయాలను బంద్ చేయుటకు తగు ఉత్తర్వులు ఇచ్చి శ్రీరామ ఉత్సవాలకు సహకరించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ , రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి డి శ్రీశైలం,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాసెట్టి శ్రీను, బత్తిని మధు, వనపర్తి బిజెపి కార్యదర్శి వనపర్తి పట్టణ కార్యదర్శి రాయన్న సాగర్, బిజెపి నాయకులు శివ తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శించిన మున్సిపల్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు

**- గట్టు యాదవ్**



**టీ మీడియా, జనవరి 20, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా కేంద్రంలోని కేడిఆర్ 32వ వార్డుకు చెందిన అటెండర్ హనుమంతు యాదవ్ కుమార్తె దివ్యాంగురాలు కిడ్నీ వ్యాధితో చనిపోవడం జరిగినది.జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్, బి ఆర్ ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్, స్థానిక కౌన్సిలర్ పెండెం నాగన్న యాదవ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## గురుకుల విద్యార్థులకు మెటీరియల్ ఉచిత పంపిణీ



**టీ మీడియా, జనవరి 20, వనపర్తి బ్యూరో :** ఊరిలో బడి లేని కాలంలో చీకటింట్ల తచ్చాడుతున్నప్పుడు పొద్దెరగని పేదోళ్లకి అక్షర సూరీడులా వెలుగిచ్చిన నాటి గురువు వాసుదేవయ్య స్పూర్తితో ప్రాథమిక పాఠశాల గేమ్యానాయక్ తండాలో వాసుదేవయ్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులకి ఉచితంగా గురుకుల పుస్తకాలని అందించారు.వాసుదేవయ్య ఆనాడు తాను కష్టాల సముద్రంల మునుగుతున్నా మాలాంటి వారెందరికో అక్షరాయుదాలు పంచి ముక్కిడిగుండం గుండెలపై పచ్చబొట్టయిండని, సార్ లాగే మీరంతా చీకట్లు ముసురుకున్నప్పుడూ వెలుగురవ్వలై ఉన్న ఊరికి, కన్నవారికి పేరు ప్రఖ్యాతులు తేవాలనీ యూత్ అధ్యక్షుడు గంగం మల్లేష్ యాదవ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వాసుదేవయ్య యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు గంగం మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కోడవత్ భీముడు నాయక్, ఉపాధ్యక్షుడు ఆవుల నాగేంద్రం మాదాసి మాదరి కుర్వ, సభ్యులు ముచ్చర్ల శ్రీశైలం యాదవ్, ఆద్దెం శివ యాదవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణ, ఉపాధ్యాయులు సతీష్ పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన

**- డాక్టర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి**

**టీ మీడియా, జనవరి 20, వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణం 7వ వార్డు కి చెందిన భవానీ విశ్వరూప చారి అమ్మ భవానీ నాగమ్మ స్వర్గీయులు అయినారు అని వనపర్తి పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరె రాములు తెలపడంతో వారి ఆత్మ శాంతించాలి అని కోరుతూ కదిరె రాములు, వనపర్తి పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాగి అక్షయ్ చే వారి కుటుంబానికి కొంత ఆర్థిక సహాయం అందించడం జరిగింది .

### తొమ్మిదిన్నరేళ్లు తెలంగాణకు

# రక్షణ కవచంగా కేసీఆర్ పాలన




**టీ మీడియా, జనవరి 20, వనపర్తి బ్యూరో :** హైదరాబాద్ తెలంగాణ భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, పాల్గొన్న అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్, మాజీ కార్పోరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ గొంతు కోసిన కాంగ్రెస్ రాష్ట్ర ప్రయోజనాలకు ఇది గొడ్డలిపెట్టు.పాలమూరు, నల్లగొండ, ఖమ్మం రైతులకు తీవ్ర అన్యాయం. తొమ్మిదిన్నరేళ్లు తెలంగాణకు రక్షణ కవచంగా కేసీఆర్ పాలన కొనసాగింది.ఎన్ని వత్తిళ్లు ఎదురైనా రాష్ట్ర ప్రయోజనాల కోసమే నిలబడ్డాం.సీలేరు, ఏడు మండలాలు ఆంధ్రాలో కలపడం మీద ఆ రోజు కాంగ్రెస్ నోరు మెదపలేదు .ఒక జాతీయ పార్టీగా కాంగ్రెస్ ఎందుకు స్పందించలేదు.

నీటి వాటాలో తెలంగాణ నష్టపోయినందుకే ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం మొదలుయింది. తొమ్మిదిన్నరేళ్లలో నదుల్లో నీటి వాటా కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నడూ మాట్లాడలేదు.గోదావరి, కృష్ణా జలాల్లో తెలంగాణ నీటి వాటా తేలే దాకా ఏ కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను ఒప్పుకోమని కేసీఆర్ ప్రభుత్వం తేల్చిచెప్పింది.దాని మీద స్టేటస్ కో కొనసాగిస్తూ వస్తున్నది. ఇటీవల ఈ నెల జనవరి 17 నిర్వహించిన కేంద్ర ప్రభుత్వ సమావేశానికి హాజరైన తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధులు అక్కడి మినిట్స్ చూసి అభ్యంతరం చెప్పకుండా అంగీకరించి వచ్చారు. కేఆర్ఎంబీ పరిధిలోకి సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు వస్తాయన్న నిర్ణయానికి అంగీకరించి వచ్చారు.15 ఔట్ లెట్లు అప్పనంగా అప్పజెప్పి వచ్చారు.మీ అనుమతి లేకుండా అక్కడ మినిట్స్ రాసినట్లయితే వెంటనే ఆ విషయం స్పష్టం చేయాలి.

ఇప్పుడు కేఆర్ఎంబీ అనుమతి లేనిది ఆ డ్యాంల మీదికి అడుగు పెట్టే పరిస్థితి ఉండదు. తెలంగాణకు సాగునీళ్లు, తాగునీళ్లు ప్రశ్నార్థకం చేసి వచ్చారు. బయటకు వచ్చాక కుంటిసాకులు చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ చర్యల మూలంగా పాలమూరు రంగారెడ్డి, కల్వకుర్తి ఎత్తిపోతల, సాగర్, శ్రీశైలంతో పాటు కొత్త ప్రాజెక్టులకు గండి పడుతుంది.కాంగ్రెస్ మాయమాటలు నమ్మి ఓట్లేసిన పాలమూరు, నల్లగొండ, ఖమ్మం ప్రజల గొంతుకోశారు. ఆంధ్రా ప్రయోజనాల కోసం కేంద్రం చేస్తున్న ప్రయత్నాలకు తెలంగాణ ప్రభుత్వం వంత పాడుతున్నది.థర్మల్ విద్యుత్ మీదనే ఆధారపడే దుస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తున్నది. తక్కువ ధరకు వచ్చే కరంటు స్థానంలో ఎక్కువ ధరకు వచ్చే కరంటు వైపు మొగ్గు చూపారు. ఇది వ్యక్తుల పంచాయతి కాదు రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించినది.మీ తప్పు లేకుంటే వెంటనే కేంద్రం వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలి.

కేఆర్ఎంబీ పేరుతో ఆంధ్రాకు లాభం చేకూరుస్తున్నారు. చంద్రబాబు అయినా, జగన్ అయినా దానికి అదే ఆశిస్తున్నారు.తెలంగాణలో తన శిష్యుడు రాజ్యం ఏలుతున్నాడని చంద్రబాబు సంతోష పడుతున్నాడు. చంద్రబాబు శిష్యుడు విదేశాల్లో తిరుగుతూ కేసీఆర్ గారిని బొంద పెడతానని అంటున్నాడు. బొంద పెడతాను అన్న వాళ్లు అందరూ బొందలో కలిసిపోయారు.గోదావరి బేసిన్ లో రైతులకు సాగునీళ్లు ఇవ్వకుండా కాళేశ్వరం మీద దుష్ప్రచారం చేస్తున్నారు. గోదావరి, కృష్ణా నదుల మీద ప్రాజెక్టుల విషయంలో మిగిలిపోయిన పనులు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తున్నది. కేసీఆర్ ప్రభుత్వం చేసిన పనులకు అదనంగా ఏం చేయగలరో చేసి చూయించండి. కర్ణాటకలో అప్పర్ భద్రాకు జాతీయహోదా ఇచ్చిన కేంద్రం తెలంగాణలోని పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయ హోదా ఇవ్వం అని చెప్తే చేతులు ముడుచుకుని ఎందుకు వచ్చారు ?మేనిఫెస్టోలో జాతీయహోదా తెస్తామని చెప్పిన కాంగ్రెస్ ఎందుకు మాట్లాడదు ?తెలంగాణకు కావలి కుక్కలం అని చెప్పే మేధావులు ఎందుకు నోరు మెదపడం లేదు ?ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒక్కటే స్థానానికి జరగాల్సిన ఎన్నికలు రెండు సార్లు చేసి రెండుస్థానాలు తెచ్చుకుని కాంగ్రెస్, బీజేపీ ఒక్కటేనన్న విషయం స్పష్టం చేశారు.కేసీఆర్ కేంద్రంతో సన్నిహితంగా లేకుండా నష్టం చేశారన్న రేవంత్ రెడ్డి ఈ విషయంలో తెలంగాణ ప్రయోజనాలు కాపాడాలి.వెంటనే ఈ దిశగా చర్యలు తీసుకోవాలి అన్నారు.

## ఇరాన్ నేతల లక్ష్యంగా ఇజ్రాయిల్ దాడి

**- ఐదుగురు మృతి**



**టీ మీడియా, జనవరి 20, బీరూట్ :** గత కొన్నినెలలుగా ఇజ్రాయెల్ గాజాపై దాడుల్ని కొనసాగిస్తూనే ఉంది. ఈ దాడుల్లో వేలాది మంది పాలస్తీనియన్లు మృతి చెందిన సంగతి తెలిసిందే. తాజాగా సిరియాపై కూడా ఇజ్రాయెల్ దాడులకు పాల్పడింది. సిరియా రాజధాని డమాస్కస్‌లో నాలుగు అంతస్తుల భవనంలో ఇరాన్ %--% అలీన నాయకులు శనివారం సమావేశం కానున్నారు. దీంతో ఇరాన్ నేతల్ని లక్ష్యంగా చేసుకుని నాలుగు అంతస్తుల భవనంపై ఇజ్రాయెల్ క్షిపణి దాడికి పాల్పడింది. దీంతో ఆ భవనం ధ్వంసమైంది. ఈ ఘటనలో ఐదుగురు వ్యక్తులు మృతి చెందారు అని సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్ తెలిపింది. ఇరాన్ యొక్క ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్ (ఐఆర్‌జిసి), ఇరాన్ అనుకూల పాలస్తీనా వర్గాలకు సిరియా హైసెక్యూరిటీ జోన్ హోమ్‌గా ఉంది. అందుకే ఇరాన్ సీనియర్ నేతల్ని లక్ష్యంగా చేసుకుని దాడి చేసినట్లు అబ్జర్వేటరీ డైరెక్టర్ రామి అబ్దెల్ రెహ్మాన్ అన్నారు. శనివారం ఉదయం ఈ ఘటన జరిగిన వెంటనే ఆకాశమంతా పొగ కమ్ముకుందని సిరియన్ స్టేట్ మీడియా నివేదించింది. ఇజ్రాయెల్ మజ్జే పరిసరాల్లోని నివాస భవనాన్ని లక్ష్యం చేసుకుని మరో దాడి జరిగిందని అధికారిక సనా వార్తా సంస్థ తెలిపింది. అయితే ఈ ఘటనలో ప్రాణ నష్టం జరిగిందా లేదా అనే విషయాలను సనా సంస్థ వెల్లడించలేదు. కాగా, మజ్జే ప్రాంతంలో ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయం, రాయబార కార్యాలయాలు, రెస్టారెంట్లు ఉన్నాయి. 'పశ్చిమ మజ్జే ప్రాంతంలో జరిగిన పేలుడు క్షిపణి పేలుడు మాదిరిగానే ఉంది. నిమిషాల వ్యవధిలో అంబులెన్స్‌ల శబ్దం విన్నాను. ఆ సమయంలో పెద్ద పొగ మేఘాన్ని చూశా' అని ఓ నివాసి తెలిపినట్లు ఫ్రెంచ్ అంతర్జాతీయ వార్తా సంస్థ ఎఎఫ్‌పి తెలిపింది. పాలస్తీనా భూభాగం కోసం యుద్ధం చేస్తున్న ఇజ్రాయెల్.. సిరియా సైనిక స్థావరాల్ని లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తోంది. దశాబ్ద కాలంలో కొన్ని వందలసార్లు సిరియాపై వైమానిక దాడులకు ఇజ్రాయెల్ పాల్పడింది.

## జీవో నెంబర్ 3 రద్దు చేయడం సామాజిక న్యాయమా.?

**- టిడిపి అధినేత చంద్రబాబు**



**టీ మీడియా, జనవరి 20, అరకు:** ఎంతో ప్రత్యేకత కలిగిన అరకు కాఫీని ప్రపంచానికి పరిచయం చేయాలని టిడిపి అధినేత, ఏపీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దావోస్‌కు ఇప్పటికే అరకు కాఫీ రుచి చూపించామన్నారు. అల్లూరి జిల్లా అరకులో నిర్వహించిన 'రా.. కదలి రా' బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. టిడిపి అరకు కాఫీని ప్రమోట్ చేస్తే.. వైసిపి గంజాయిని చేస్తోందని విమర్శించారు. "గిరిజనుల పొట్టకొట్టే ప్రభుత్వం వైసిపి. నమ్మించి గొంతు కోసిన వ్యక్తి జగన్. గిరిజన ప్రాంతాల్లోని ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని సంకల్పించా. నేను గతంలో ఇచ్చిన జీవో నెంబర్ 3ని ఎందుకు రద్దు చేశారో వైసిపి చెప్పాలి. సామాజిక న్యాయం చేస్తానని సీఎం గొప్పలు చెబుతున్నారు. జీవో నెంబర్ 3 రద్దు చేయడం సామాజిక న్యాయమా? మళ్లీ టిడిపి అధికారంలోకి రాగానే దానిని పునరుద్ధరిస్తాం. గిరిజనుల కోసం మేం 16 పథకాలు ప్రత్యేకంగా తీసుకొచ్చాం. వాటిని ఎందుకు రద్దు చేశారో జగన్ చెప్పాలి. గిరిజనుల పిల్లలు చదువుకోవడం ఆయనకు ఇష్టం లేదు. అందుకే ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం రద్దు చేశారు. ప్రపంచంలో ఎక్కడ చదివినా గిరిజనులకు స్కాలర్‌షిప్పులు ఇస్తే.. దాన్నీ తీసేశారు. నైపుణ్యం కోసం శిక్షణ కేంద్రాలు పెడితే వాటినీ ఊడగొట్టారు. గిరిపుత్రిక కల్యాణ పథకాన్నీ రద్దు చేశారు. గిరిజనులకు 50 ఏళ్లకే పింఛన్ ఇచ్చిన ఘనత టిడిపిది. గిరిజనుల సహజ సంపదను దోచుకునే వ్యక్తి జగన్" అని చంద్రబాబు మండిపడ్డారు.'గిరిజన ప్రాంతంలో ఎక్కడైనా రహదారి వేశారా? సకాలంలో వైద్యం అందకపోవడంతో చిట్టంపాడుకు చెందిన గర్భిణి చనిపోయారు. మృతదేహాన్ని ఇంటికి తీసుకుపోవాలంటే అంబులెన్స్ పంపలేదు. స్కూటర్‌పై ఎక్కించుకొని ఇంటికి తీసుకుపోవాల్సిన పరిస్థితి. ఆయన నొక్కే బటన్ ఒకటి.. బుక్కే బటన్ ఒకటి. జగన్ దోచేది ఎక్కువ.. జనాలకు ఇచ్చేది తక్కువ. విద్యుత్ ఛార్జీలు ఐదు రెట్లు పెంచేశారు" అని చంద్రబాబు విమర్శించారు.

## స్వయం ఉపాధి శిక్షణ కోర్సులు

### శిక్షకులకు ఆహ్వానం



**టీ మీడియా, జనవరి 20, పెద్దపల్లి :** వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, మహిళలకు స్వయం ఉపాధి శిక్షణ కోర్సులు ఇవ్వడం జరుగుతుందని.వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ సురభి శ్రీధర్ తెలిపారు. ఈ కోర్సుల్లో టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటిషన్, మగ్గం వర్క్ కోర్సులను. అనుభవజ్ఞులైన శిక్షకులతో శిక్షణ ఇవ్వడా జరుగుతుందన్నారు. ఈ కోర్సులు 45 రోజులు శిక్షణ అనంతరం కోర్సు సంబంధించిన సర్టిఫికెట్స్ ను వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ద్వారా అందించడం జరుగుతుందని.ఆసక్తిగల మహిళలు. తమ యొక్క ఆధార్ కార్డు జిరాక్స్ 2 ఫొటోస్, స్టడీ సర్టిఫికేట్ ల తో 8977748838, నెంబర్ ను సంప్రదించగలరు అని తెలిపారు. అనుభవజ్ఞులైన శిక్షకులనుండి దరఖాస్తులు కోరుతున్నాము వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటిషన్, మగ్గం వర్క్, టైలరింగ్ శిక్షణ కోర్సులు ఇవ్వడానికి అనుభవజ్ఞులైన శిక్షకు నుండి దరఖాస్తులు కోరుచున్నాం అని. ఆసక్తిగల శిక్షకులు తమ యొక్క ఆధార్ కా జిరాక్స్, 2 ఫొటోస్, స్టడీ సర్టిఫికేట్ జిరాక్స్, శిక్షణకు సంబంధించిన సర్టిఫికేట్, శిక్షకులు ఏదైనా సంస్థల శిక్షణ ఇచ్చినట్లయితే ఆ సంస్థకు సంబంధించిన సర్టిఫికెట్స్ లను 8977748838 నెంబర్ కు వాట్సప్ చేయలని.. కోర్సులో శిక్షణ ఇచ్చి న శిక్షకులకు తమ సంస్థ ద్వారా గౌరవ వేతనం తో పాటు. శిక్షణకు ఇచ్చిన సర్టిఫికెట్ అందించడం జరుగుతుందని.డా, సురభి శ్రీధర్ తెలిపారు. మరిన్ని వివరాలకు 8977748838 నెంబర్ ను సంపాదించగలరని తెలిపారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచేది బీఆర్ఎస్సే

**- ఎమ్మెల్యే గంగుల కమలాకర్**



**టీ మీడియా, జనవరి 20, కరీంనగర్ :** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ధీమాను వ్యక్తం చేశారు. శనివారం క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పోటీ ఉంటుందని పేర్కొన్నారు. 2014లోనూ నరేంద్ర మోదీ ప్రభంజనంలోనూ కరీంనగర్ లో బీఆర్ఎస్ గెలిచిందని అన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ (%జశీఅస్రతీవం%) మూడవ స్థానానికే పరిమితమైందని ఆరోపించారు. కాంగ్రెస్ సొంతంగా ఇక్కడ గెలిచింది లేదని, ఎమ్మెస్సార్ కూడా బీఆర్ఎస్ సపోర్ట్ తోనే గెలిచారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చాల్సిన అవసరం తమకు లేదు వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజా తీర్పును శిరసావహిస్తామని, ప్రజా తీర్పును గౌరవిస్తామని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి పోరాడుతామని, అసెంబ్లీలో ప్రతిపక్ష పాత్రను సమర్థవంతంగా పోషిస్తామని తెలిపారు. బీఆర్ఎస్‌ను ఎవరూ చీల్చలేరని స్పష్టం చేశారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో అత్యధిక కార్పొరేటర్లు బీఆర్ఎస్ సభ్యులే ఉన్నారని,ఇక్కడ అవిశ్వాసం ఉండబోదని అన్నారు. 45 రోజుల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి నిలిచిపోయిందని ఆరోపించారు. కరీంనగర్ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల విషయంలో రాజకీయాలు అవసరం లేదని తెలిపారు. ' అయోధ్యలో రాముని విగ్రహ ప్రతిష్ఠాపనను రాజకీయ కోణంలో చూడం. రాముడు అందరివాడు. దైవ కార్యక్రమం ఎవరు చేసినా సంతోషిస్తాం. స్వాగతిస్తామని' గంగుల కమలాకర్ అన్నారు.

## విద్యార్థులు వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి

**- సామాజిక కార్యకర్త పోచా రవీందర్ రెడ్డి**



**టీ మీడియా, జనవరి 20, వనపర్తి బ్యూరో :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మణిగిల్లలో పదవ తరగతి విద్యార్థులతో సామాజిక కార్యకర్త పోచ రవీందర్ రెడ్డి ముచ్చటించారు. స్వామి వివేకానంద చెప్పినట్లు మన బలహీనతే మరణమని, మన బలమే మనకు విజయాన్ని తెచ్చిపెడుతుందని, కాబట్టి పరీక్షల్లో ఆత్మ విశ్వాసంతో మంచి గ్రేడ్లు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్లు అందజేశారు. బాగా చదివి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పలుస శంకర్ గౌడ్, సామాజిక కార్యకర్త పోచ రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం వెంకటేశ్వర్లు గౌడ్, విష్ణువర్ధన్, విజయ్ కుమార్, నాగేశ్వరమ్మ, చంద్రకళ, సురేంద్రనాథ్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఖైరతాబాద్ హనుమాన్ ఆలయాన్ని శుభ్రం చేసిన గవర్నర్

**- తమిళిసై**



**టీ మీడియా, జనవరి 20, హైదరాబాద్:** గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ ఖైరతాబాద్‌లోని హనుమాన్ ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. అనంతరం లక్ష్మణ సమేత సీతారాములను దర్శించుకున్నారు. నవగ్రహ ప్రదక్షిణ చేశారు. ఈ నెల 22న అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవం నేపథ్యంలో దేశంలో ఉన్న అన్ని ఆలయాను శుభ్రం చేయాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో హనుమాన్ ఆలయంలో స్వచ్ఛ అభియాన్ చేపట్టారు.అయోధ్యలో శ్రీరామమందిరం ప్రాణ ప్రతిష్ట సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న ఆలయాలను శుభ్రం చేయాలని దేశ ప్రజలను ప్రధాని మోదీ అభ్యర్థించారు. జనవరి 22 నాటికి దేశంలోని అన్ని పుణ్యక్షేత్రాలు, దేవాలయాలను శుభ్రం చేయాలని, స్వచ్ఛతా ప్రచారాన్ని నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ఈ నెల 12న మహారాష్ట్రలోని నాసిక్‌లో పర్యటించిన ప్రధాని.. శ్రీ కాలారామ్ ఆలయాన్ని శుభ్రం చేసిన విషయం తెలిసిందే.

## తెలంగాణ డీసీఏను అభినందించిన ఇంటర్‌పోల్




**టీ మీడియా, జనవరి 20, హైదరాబాద్ :** తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్‌ను ఇంటర్‌పోల్ అభినందించింది. ఈ మేరకు టీడీసీఏకు ఇంటర్ పోల్ శనివారం లేఖ రాసింది. నకిలీ మందులు వ్యాధిని నయం చేయడంలో విఫలం చెందడమేకాకుండా ప్రజారోగ్యానికి పెనుముప్పును కులగజేస్తాయని పేర్కొంది. డీసీఏ అధికారులు మార్కెట్‌లో నకిలీ డ్రగ్స్ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు అవిశ్రాంతంగా పని చేస్తున్నారని ప్రశంసించింది.తెలంగాణను నకిలీ డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు టీడీసీఏ ప్రయత్నాలు చేస్తుందని చెప్పింది. సన్, గ్లెన్‌మార్క్ అరిస్‌టోక్రికల్ ఫార్మాలకు చెందిన కంపెనీల పేర్లతో నకిలీ డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్న డ్రగ్స్ ముఠాగుట్టను బట్టబయలు చేయడాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించింది. నకిలీ యాంటీబయాటిక్స్, హైపర్ టెన్షన్, కొలెస్ట్రాల్ మందులను స్వాధీనం చేసుకున్నారని పేర్కొంది. ఇదిలా ఉండగా.. డిసెంబర్‌లో ఉత్తరాఖండ్ కాశీపూర్ నుంచి కొరియర్ ద్వారా హైదరాబాద్‌కు వచ్చిన రూ.26లక్షల విలువైన నకిలీ మందులను డీసీఏ స్వాధీనం చేసుకుంది. ఈ నెల 3న డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్, ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్ నుంచి కొరియర్ ద్వారా రాష్ట్రానికి వచ్చిన నకిలీ యాంటీబయాటిక్స్ మెడిసిన్ రాకెట్ గుట్టును రట్టు చేసింది. హైదరాబాద్ నగర పరిధిలోని ఉప్పల్, దిల్‌సుఖ్‌నగర్‌లో నిర్వహించిన దాడుల్లో రూ.22.95 లక్షలు మందులను పట్టుకున్నది.

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు




**టీ మీడియా, జనవరి 20, వనపర్తి బ్యూరో :** బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, వనపర్తి జిల్లా మాజీ అధ్యక్షులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి 60వ జన్మదినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని అయ్యగారి ప్రభాకర్ రెడ్డి కార్యాలయంలో జిల్లా బిజెపి నాయకుల బృందం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ వారు ఆయురారోగ్యాలతో ఉండాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్రస్థాయిలో ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించడం జరిగింది.

శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర రెడ్డి, పెబ్బేటి విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి %ంద% జిల్లా మీడియా ఇన్చార్జిపెద్దిరాజు, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఓం ప్రకాష్ చారి, పట్టణ ప్రధాన కార్యదర్శి మామిళ్ళపల్లి రాయన్నసాగర్, యువమోర్చా నాయకులు విజయ్ కుమార్ సాగర్ తదితరులు ఉన్నారు.

## యువ సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటింటికి రామానామం



**టీ మీడియా, జనవరి 20, పెద్దపెల్లి :** పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలో అయోధ్యలో ఈనెల 22వ తారీఖున రామ మందిర లో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా సుల్తానాబాద్ లో ప్రతి ఇంటింటి గోడకు శ్రీరామ నామాన్ని యువ సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో అచ్చు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్,ప్రధాన కార్యదర్శి తుమ్మ నిశాంత్,సభ్యులు ఎర్నాల నీరజ్. నిఖిలేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## భారత్ జోడో న్యాయ యాత్రకు అనుమతినివ్వని అస్సాం సిఎం

**- జైరాం రమేశ్**



**టీ మీడియా, జనవరి 20, అస్సాం :** జనవరి 23న గౌహతిలో నిర్వహించనున్న భారత్ జోడో న్యాయ యాత్ర కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ పేర్కొన్నారు. శనివారం అస్సాంలోని లఖింపూర్‌లో మీడియా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అస్సాం ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్ భూపేన్ కుమార్ బోరాతో పాటు జై రాం రమేష్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జైరాం రమేష్ మీడియాతో మాట్లాడుతూ.. 'మా షెడ్యూల్ ప్రకారం జనవరి 23 (మంగళవారం) జోడో న్యాయ యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించేందుకు మా శాయశక్తులా ప్రయత్నిస్తున్నాము. అయితే మరోవైపు అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ కూడా కార్యక్రమానికి అనుమతించకుండా ఉండటానికి తన వంతు ప్రయత్నం చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి అనేక అడ్డంకులు ఎదురవుతున్నాయి. ఇప్పటికే మేము ముఖ్యమంత్రికి రెండు లేఖలు రాశాము. మంగళవారం జరగబోయే ఈ యాత్రకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని పోలీసులతోనూ, ముఖ్యమంత్రితోనూ చర్చించేందుకు మా ప్రతిపక్ష నాయకుడు దేబ్రబత సైకియా గౌహతి వెళ్లారు. జనవరి 23న రాహుల్‌గాంధీ గౌహతిలో నిరుద్యోగం, విద్యావవస్థ గురించి యువతతో సంభాషించనున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడనున్నారు' అని జైరాం రమేశ్ అన్నారు.

## టీఎస్ఆర్టీసీలో అప్రెంటిస్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల

**టీ మీడియా, జనవరి 20, హైదరాబాద్ :** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డిపోల్లో అప్రెంటిస్ పోస్టుల భర్తీకి టీఎస్ఆర్టీసీ నోటిఫికేషన్ విడుదల చేసింది. అప్రెంటిస్ ట్రైనీ ఖాళీల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించింది. బీఏ, బీకాం, బీబీఏ, బీసీఏ వంటి ఆనన్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన గ్రాడ్యుయేట్లు ఈ పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించింది. రాష్ట్రవ్యాప్తంగా నాన్ ఇంజనీరింగ్ అప్రెంటిస్ పోస్టుల్లో 150 ఖాళీగా ఉన్నాయని టీఎస్ఆర్టీసీ ఓ ప్రకటనలో తెలిపింది. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 21–30 ఏండ్ల మధ్య వయసు ఉండాలి. ట్రైనింగ్ పీరియడ్ మూడేండ్లు ఉంటుంది. మొదటి సంవత్సరం నెలకు రూ.15వేలు, రెండో సంవత్సరంలో నెలకు రూ.16వేలు, మూడో సంవత్సరంలో నెలకు 17వేలు స్టైఫండ్ అందించనున్నారు. అర్హులైన అభ్యర్థులు ఫిబ్రవరి 16వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలి. పూర్తి వివరాలకు %ష్ట్రజు:℉/ంతీష్.వశ్రీఖఅస్త్రుఖఖ.స్త్రశీజ.ఱఅ% సంప్రదించవచ్చు




## మా పార్టీని బొందపెట్టుడు తర్వాత.. ముందు మీ హామీల సంగతేంటి.?

### - బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**టీ మీడియా, జనవరి 20, హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం ఈ జనవరి నుంచి ఎవ్వరూ కరెంటు బిల్లులు కట్టొద్దని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు స్పష్టం చేశారు. శనివారం తెలంగాణ భవన్‌లో జరిగిన పార్టీ నేతల భేటీలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ జనవరి నుంచి కరెంటు బిల్లులు ఎవరూ కట్టవద్దని ప్రజలకు పిలుపునిచ్చారు. ఇక.. 100 మీటర్ల లోపల బీఆర్ఎస్ పార్టీని బొందపెట్టే సంగతి తర్వాత చూద్దాం.. వంద రోజుల్లో నెరవేరుస్తామన్న హామీలపై దృష్టిపెట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. అహంకారంతో మాట్లాడిన సీఎం రేవంత్ వంటి నేతలను తమ పార్టీ చాలామందిని చూసిందని చురకలంటించారు. తెలంగాణ భవన్‌లో శనివారం సికింద్రాబాద్, హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'తెలంగాణ జెండాను ఎందుకు బొంద పెడుతావ్' అని ప్రశ్నించారు. తెలంగాణ తెచ్చినందుకా? అని నిలదీశారు.

**ఎన్నికల తర్వాత ఆ రెండు పార్టీలు కలిసిపోతాయి :**
పార్లమెంట్ ఎన్నికల తర్వత కాంగ్రెస్, బీజేపీ కలిసిపోతాయని కేటీఆర్ కామెంట్ చేశారు. రేవంత్ కాంగ్రెస్ ఎక్ నాథ్ షిండేగా మారతారని, రేవంత్ రక్తం అంతా బీజేపీదే అన్నారు. ఇక్కడ చోటా మోడీగా రేవంత్ మారారన్నారు. గతంలో అదాని గురించి అడ్డగోలుగా మాట్లాడిన రేవంత్ రెడ్డి.. ఈరోజు ఆదాని కోసం వెంటపడుతున్నారని ఎద్దేవా చేశారు. స్విట్జర్లాండ్‌లో రేవంత్ రెడ్డి అదానితో అలయ్ బలయ్ చేసుకున్నారని, అదాని, రేవంత్ రెడ్డి ఒప్పందాల అసలు, లొగుట్టు బయటపెట్టాలన్నారు. రాహుల్ గాంధీ ఏమో అదానీ గురించి వ్యతిరేకంగా మాట్లాడితే.. ఈరోజు రేవంత్ ఆదాని కోసం అర్రులు చాస్తున్నారని ఫైర్ అయ్యారు.




## ఓటర్ నమోదుకు స్పెషల్ డ్రైవ్ ప్రారంభం

**టీ మీడియా, జనవరి 20, గోదావరిఖని :** రామగుండం నియోజకవర్గంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ జె అరుణశ్రీ ఆదేశాల మేరకు ఈనెల తేదీ 20, 21 రెండు రోజులపాటు ప్రత్యేక ఓటర్ నమోదు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రామగుండం బిఎల్ఓ సూపర్వైజర్ మర్రి శంకర్ స్వామి తెలిపారు. ఈ మేరకు శనివారం ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీ లోని రావుస్ స్కూల్ లో ఏర్పాటు చేసిన ఓటరు నమోదు కార్యక్రమానికి బిఎల్ఓ మర్రి శంకర్ స్వామి పాల్గొని మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్లో బూత్ లెవెల్ అధికారి ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉండి కొత్తగా ఓటర్ నమోదు, ఓటర్ కార్డులో మార్పులు చేర్పుల పై దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ప్రజలందరూ ఈ అవకాశాల్ని సద్వినిగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు పద్మావతి, ధనలక్ష్మి, మెహరాజ్, అంగన్వాడీ టీచర్ వెంకటలక్ష్మి పాల్గొన్నారు.



## ఏసీబీకి చిక్కిన డిప్యూటి సర్వేయర్

**టీ మీడియా, జనవరి 20, నాగర్ కర్నూలు :** భూమికి సంబంధించిన ప్రొసిడింగ్స్ కాపీని జారీ చేయడానికి లంచం తీసుకున్న ల్యాండ్ అండ్ సర్వే డిప్యూటి సర్వేయర్ ను అవినీతి నిరోధక శాఖ అధికారులు(ఏసీబీ ) రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. నాగర్‌కర్నూలు జిల్లా వెల్దండ మండలం లింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన మహ్మద్ సిరాజ్ అనే రైతు తన భూమికి చెందిన ప్రొసిడింగ్స్ కాపీ కోసం కల్వకుర్తి ఆర్డీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నాడు. అయితే కార్యాలయంలో పనిచేసే డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ రమావత్ వాస్య లంచం డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు సిరాజ్ ఏసీబీ అధికారులను ఆశ్రయించగా శనివారం ఆర్డీవో కార్యాలయంలో రూ.8 వేలు తీసుకుంటుండగా అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ సర్వేయర్‌ను అరెస్టు చేసి నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరుపరిచామని ఏసీబీ అధికారులు వివరించారు.

## నీటి వాటా తేల్చేదాకా కేఆర్ఎంబీపై యథాతథ స్థితి కొనసాగాలి

### - మాజీ మంత్రి సింగిరెడ్డి



**టీ మీడియా, జనవరి 20, వనపర్తి బ్యూరో ::** కాంగ్రెస్ మంత్రులపై మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. కేఆర్ఎంబీలో తెలంగాణ చేరిందని కేంద్రం సమావేశ మినిట్స్ లో స్పష్టంగా పేర్కొన్నారని తెలిపారు. ఇప్పుడు చేరలేదని రాష్ట్ర మంత్రులు బుకాయిస్తున్నారని ఆరోపించారు. మంత్రుల నోటి మాట ప్రామాణికమా? మినిట్స్ ప్రామాణికమా? అని నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ మంత్రులు చిన్న పిల్లల్లా మాట్లాడుతున్నారని విమర్శించారు. శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులు కేంద్ర బలగాల పహారాలోకి వెళతాయని నిరంజన్ రెడ్డి సూచించారు. నీటి వాటా తేల్చేదాకా కేఆర్ఎంబీపై యథాతథ స్థితి కొనసాగాలని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చేసిన తప్పును సవరించుకోవాలన్నారు. ఖమ్మం, మహబూబ్ నగర్, నల్గొండ ప్రజలు కాంగ్రెస్ ను భారీగా సీట్లతో గెలిపించినందుకు మీరిచ్చిన బహుమానమా ఇదా అని దుయ్యబట్టారు. ఆంధ్రా ప్రయోజనాలు నెరవేర్చేందుకే కేంద్రం కంకణం కట్టుకుందని తెలిపారు. కేఆర్ఎంబీ పేరిట కఅష్ణా నీళ్ల పై ఏపీ పెత్తనం సాగిస్తుందని నిరంజన్ రెడ్డి చెప్పారు. అధికారిక పర్యటనలో సీఎం రేవంత్ రాజకీయాలు మాట్లాడుతున్నారని.. కేసీఆర్ ను బంద పెడతామన్న వారెందరో బందలో కలిసి పోయారని నిరంజన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మానవహారంతో అంగన్‌వాడీల నిరసన

### కనీస వేతనం అమలు చేసేంతవరకు నిరవధిక సమ్మె కొనసాగిస్తాం



**టీ మీడియా, జనవరి 20, మహానంది:** కనీస వేతనాలు అమలు చేయాలని కోరుతూ మహానందిలోని నంది సర్కిల్ వద్ద మానవహారంతో అంగన్వాడీలు శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు మాట్లాడుతూ 40 రోజులుగా అంగన్వాడి కార్యకర్తలు సమ్మె చేస్తుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఇప్పటికైనా అంగన్వాడీల సమస్య లను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. నూతన సంవత్సరం, క్రిస్మస్, సంక్రాంతి పండుగలాను కుటుంబాలతో కలిసి సంతోషంగా జరుపుకోకుండా, ఇక్కడే దీక్షలో ఉంటూ జరుపుకోవాల్సి వచ్చిందని, తమ ఆవేదన వ్యక్తం చేస్తున్న, ప్రభుత్వం కూడా తమను పట్టించుకోని దౌర్భాగ్య స్థితిలో తామున్నామని, అంగన్వాడీలు ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మహిళలందరూ అక్కాచెల్లెళ్లు అంటూనే అంగన్వాడీల పట్ల చిన్న చూపు చూస్తున్నారని విమర్శించారు. అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి సౌకర్యం కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సావిత్రి, లక్ష్మీనారాయణమ్మ, జ్యోతి ఉషారాణి, ఖైరున్, గౌరీ, చండీ దేవి, మహేశ్వరి, పుష్పకళ, తదితరులు పాల్గొన్నారు

## అయోధ్య పేరుతో వచ్చే లింకులు ఓపెన్ చేయొద్దు

### - సైబర్ పోలీసులు



**టీ మీడియా, జనవరి 20, హైదరాబాద్:** అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా అందరి దృష్టి రామమందిరంపైనే ఉంది. రామ మందిరం విశేషాలను తెలుసుకోవాలని చాలామంది ఉత్సాహం చూపిస్తున్నారు. ప్రాణప్రతిష్ఠ వేడుకలను ప్రత్యక్షంగా చూడాలని ఆశపడుతున్నారు. ఇప్పుడున్న ఈ ట్రెండ్ ను సైబర్ నేరస్థులు తమకు అవకాశంగా మలుచుకునే వీలుందని పోలీసులు హెచ్చరిస్తున్నారు. అయోధ్యలో వేడుకల సందర్భంగా హైదరాబాద్ పోలీసులు తాజాగా సైబర్ నేరాలపై అలర్ట్ ప్రకటించారు. ఫోన్లకు వచ్చే సందేశాలను, వాట్సాప్ లింక్ లను, మెయిల్స్ ను ఓపెన్ చేయొద్దంటూ భక్తులకు సూచిస్తున్నారు. ప్రాణప్రతిష్ఠ వేడుకల లైవ్ అంటూ, రామమందిర విశేషాలంటూ.. ఇలా వేర్వేరు పేర్లతో లింక్ లు పంపుతూ సైబర్ నేరస్థులు దోపిడీలకు పాల్పడే అవకాశం ఉందని హెచ్చరించారు. ఫోన్లకు వచ్చే లింక్ లను తెలియక ఓపెన్ చేస్తే మీ బ్యాంకు ఖాతాలోని సొమ్మంతా దుండగులు కాజేసే ప్రమాదం ఉందని అంటున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమం పేరుతోనూ సైబర్ నేరాలు జరిగిన విషయాన్ని పోలీసులు గుర్తుచేశారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారిని టార్గెట్ చేసి, వారికి ఫోన్ చేసి మాయమాటలతో పలువురిని బురిడీ కొట్టించారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే అయోధ్య రామ మందిరం వేడుకల సందర్భంగా అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు.

## జాతీయ క్రీడాకారులకు ప్రోత్సాహం కరువు

### - ఎమ్మెల్యే తలసాని



**టీ మీడియా, జనవరి 20, హైదరాబాద్ :** జాతీయ స్థాయిలో క్రీడలు, క్రీడాకారులకు ప్రభుత్వ ప్రోత్సాహం కరువైందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం యూసుఫ్‌గూడ లోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో యునిక్యూ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు రోజుల పాటు జరిగే జాతీయస్థాయి కరాటే పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోని అనేక దేశాలు వివిధ క్రీడలను ప్రోత్సహిస్తూ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతున్నాయని చెప్పారు. మన దేశంలో కేవలం క్రికెట్ అనే క్రీడ మాత్రమే ఉన్నట్లుగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు బాధాకరమని అన్నారు. క్రీడలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని, విద్యార్థి దశ నుండే తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడలలో ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. క్రీడాకారులు ఇలాంటి పోటీలను వేదికగా చేసుకొని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే విధంగా ప్రతిభను చాటాలని పిలుపునిచ్చారు. ఈ కరాటే పోటీలలో 10 రాష్ట్రాలకు చెందిన సుమారు వెయ్యి మంది విద్యార్థులు పాల్గొంటున్నట్లు నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు రాజేశ్వరి చౌహాన్, నరేష్, సహదేవ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గొర్లను దొంగలించిన దుండగులు

**టీ మీడియా, జనవరి 20, రేవల్లి :** మండల కేంద్రానికి చెందిన బాల చందర్ అనే అతనికి మొత్తం 26 గోర్లు తన ఇంటి దగ్గరే ఉన్నాయని, శనివారం ఉదయం చూడగా అందులో 4 గొర్రె పిల్లల్ని గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారని, బాధితుడు శనివారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, ఎస్సై శివకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు.






## వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా పని చేయాలి

### - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**టీ మీడియా, జనవరి 21, పెద్దపల్లి :** పెద్దపెల్లి జిల్లాలో 10వ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా పని చేయాలని, విద్యార్థులు తప్పకుండా పరీక్షల్లో పాస్ అయ్యే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో 10వ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాల సాధనకు తీసుకోవాల్సిన చర్యలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి పరీక్షలు రాసే ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించడమే మన లక్ష్యం అని, ప్రభుత్వ పాఠశాలల్లో ఎంత మంది విద్యార్థులకు 10 జిపిఏ వచ్చినప్పటికీ, ఒక విద్యార్థి కూడా ఫెయిల్ కాకుండా ఉండటమే కీలకమని కలెక్టర్ అన్నారు. 10వ తరగతి పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు విద్యాశాఖ ద్వారా ఉదయం పదవ తరగతి విద్యార్థులకు వేకప్ కాల్ చేస్తున్నామని, పంచాయతీ కార్యదర్శులు సైతం గ్రామాలలో పదవ తరగతి చదివే విద్యార్థుల ఇంటికి ఉదయం పారిశుధ్య తనిఖీల సమయంలో వెళ్ళి పరిశీలించాలని, వారి తల్లిదండ్రులతో పిల్లల చదువుపై మాట్లాడి ప్రోత్సహించాలని కలెక్టర్ కోరారు. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించే విధంగా అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు విద్యార్థులపై దృష్టి పెట్టాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్ లు, పంచాయతీ కార్యదర్శిలు, మండల పంచాయతీ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలను సందర్శించిన కలెక్టర్

### - తేజస్ నందన్ లాల్ పవార్

**టీ మీడియా, జనవరి 20, రేవల్లి :** రాబోయే ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల నమోదు కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక సంక్షిప్త జాబితా సవరణలో భాగంగా రెండు రోజులపాటు చేపట్టిన ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవార్ శనివారం మండల పరిధిలోని కేశంపేట గ్రామంలో ఏర్పాట్లను పరిశీలించారు. గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను పరిశీలించారు , తరగతి గదులకు వెళ్లి ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థుల తో మాట్లాడుతూ వారికి తగు సూచనలు చేశారు. వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటర్ నమోదు కేంద్రాన్ని పరిశీలించి ,శనివారం, ఆదివారాల్లో ఓటర్ నమోదు కార్యక్రమాలను చేపట్టాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించిన నేపథ్యంలో. ఆయా గ్రామాల్లో ఉన్న 18 ఏళ్లు నిండిన యువతి యువకులు ఓటర్ నమోదు చేసుకోవాలని, 18 ఏళ్లు నిండిన్న ప్రతి ఒక్కరికి ఓటు తమ ప్రాథమిక హక్కు అని, ఓటు హక్కు ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలని స్థానిక రేవల్లి తహసిల్దార్ లక్ష్మీదేవి కి కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవార్ సుచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ కార్యదర్శి శ్రావణ్ గౌడ్, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

